


# మనం

చిత్తూరు । తిరుపతి

4 పేజీలు

శనివారం 29 ఫిబ్రవరి 2026




## మార్చి 16 నుండి ఏప్రిల్ 01 వరకు జరుగు

# పదవతరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి

- పది పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి
- విద్యార్థులను ఎలాంటి ఒత్తిడికి గురి చేయ కుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలి
- మాల్ ప్రాక్టీస్ ను ప్రోత్సహించరాదు, జరగరాదు: కలెక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి, ఫిబ్రవరి 27 మనం న్యూస్: మార్చి 16 నుండి ఏప్రిల్ 01 వరకు జరుగు పదవతరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలి అని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. మార్చి 2026లో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్, ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఓపెన్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సంసిద్ధతపై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది ఎవరూ కూడా మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "క్వాలిటీ రిజల్ట్ మాత్రమే మన లక్ష్యం" అని పేర్కొంటూ, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మార్చి 16 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో, సమర్థవంతంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం పెరగడమే లక్ష్యం కాదని, నైపుణ్యంతో కూడిన విద్యార్థులను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించడం విద్యా వ్యవస్థ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల అంకితభావం, సమగ్ర మార్గదర్శకత్వం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ మాట్లాడుతూ...ఈ విద్యాసంవత్సరంలో "100 డేస్ యాక్షన్ ప్లాన్"ను మరింత సమర్థవంతంగా అమలు చేసినట్లు తెలియజేస్తూ, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి హాస్టళ్లలో చేర్పించి ప్రత్యేక బోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ చర్యల ఫలితంగా ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులకు ఓయంఆర్ షీట్ నింపే విధానం, పరీక్ష రాయాల్సిన పద్ధతి, పాటించాల్సిన జాగ్రత్తలపై సమగ్ర శిక్షణ ఇచ్చి పరీక్షా కేంద్రాలకు పంపాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ సంవత్సరం జిల్లాలో సుమారు 33,000 మంది విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారని, జిల్లా వ్యాప్తంగా 39 మండలాలలో 179 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం గణితం, ఫిజికల్ సైన్స్ విషయాలలో కొంత వెనుకబాటుతనం ఉన్నప్పటికీ, నాణ్యమైన ఫలితాల వలన రాష్ట్ర స్థాయిలో 19వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. ర్యాంక్ కంటే నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ, ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాల సాధనకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, 10వ తరగతి పరీక్షల నిర్వహణతో పాటు జిఎఫ్ ఎల్ యన్ పరీక్షలు, టిఐయస్ డేటా నిర్ధారణ వంటి విద్యాసంబంధిత అంశాలపై ప్రధానోపాధ్యాయులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె విన్ కుమార్, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త గౌరీ శంకర్ రావు, తిరుపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య , జిల్లా బీసీ సంక్షేమ అధికారి భరత్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సోము రాజు,డివిజనల్ విద్యాశాఖాధికారులు ఇందిరా, సనత్ కుమార్ ,మహేశ్వరయ్య , జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ సుధ,మండల విద్యాశాఖాధికారులు బాలాజీ గారు తదితర ఎంఈఓ లు,ప్రధానోపాధ్యాయులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం



తిరుమల, ఫిబ్రవరి 27,మనం న్యూస్:తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు.ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంట ల వ ర కు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో మూడు ర్లు విహరిస్తూ భ క్తుల ను క టాక్షించారు. వేదం, గానం, నాదం మ ధ్య తెప్పోత్స వం వేడుక గా జ రిగింది.కాగా, మూడవరోజు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు తిరుచ్చిపై సర్వాలంకార భూషితుడై పురవీధుల్లో ఊరేగిన అనంతరం కోనేటిలోని తెప్పపై ఆశీనుడై మూడుసార్లు విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో (విద్యా&ఆరోగ్యం) డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో

# ముఖ్య నాయకులతో జిల్లా కన్వీనర్ శ్రీ వేగుళ్ళ లీలాకృష్ణా సమీక్షాసమావేశం

కుప్పం ఫిబ్రవరి 27 మనం న్యూస్:జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశానుసారం నిర్వహిస్తున్న పార్టీ సభ్యత్వ నమోదు "ఉద్యమి" కార్యక్రమం భాగంగా చిత్తూరు జిల్లా కన్వీనర్ శ్రీ వేగుళ్ళ లీలా కృష్ణా కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉత్సవంలా, పండుగ వాతావరణంలో నిర్వహించి ప్రతి గ్రామం, ప్రతి వాడ, ప్రతి ఇంటికి జనసేన ఆలోచనలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.





సాధక్ లు ఎదుర్కొనే ప్రతి సమస్యకు పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.అదేవిధంగా,




## నేడు టిటిడి పాలకమండలి సమేవేశం

- 87అంశాల అజెండా రెడీ

తిరుమల, ఫిబ్రవరి 27,మనం న్యూస్:తిరుమలలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం జరగనుంది.అన్నమయ్య భవనంలో బిఆర్ నాయుడు అధ్యక్షతన జరగనున్న సమావేశం పలు కీలక అంశాలు చర్చకు రానుంది. 87 అంశాలపై చర్చించనున్న ధర్మకర్తల మండలి కీలక తీర్మానాలు చేయనున్నారు.అధునాత హంగులు, ప్రపంచ టెక్నాలజీ అనుసంధానం చేస్తూ నూతన అదనపు అన్నదాన భవనం ఏర్పాటు నిర్ణయం వెల్లడి కానున్నట్టు సమాచారం.నూతన అన్నదాన భవనంకు ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయన్స్ సంస్థ.ఒంటిమిట్ట కోదండరామ కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు లడ్డూల పంపిణీకి ఆమోదం తెలపనున్నట్టు తెలుస్తోంది.టీటీడీ విద్యా సంస్థల విద్యా ప్రమాణాల కోసం 116 కోట్లు వెచ్చించనున్నట్టు అజెండా రూపొందించారు.టీటీడీ వార్షిక బడ్జెట్ కు రూ.5400 కోట్ల రూపాయల ప్రతిపాదనకు చర్చ జరగనుంది.శ్రీశైలం పాదయాత్ర భక్తుల కోసం నల్లమల అటవీ ప్రాంతంలో భవన నిర్మాణం కోసం చర్చించనున్నారు.

## తిరుమల శ్రీవారికి హుండీ మొక్కులు ఇక డబ్బులే కాదు

# యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే ముడుపు పత్రాలు పొందొచ్చు.

తిరుమల, ఫిబ్రవరి 27,మనం న్యూస్: తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత మొక్కులు చెల్లించుకుంటారు. వెంకన్నకు హుండీల ద్వారా కానుల్ని సమర్పిస్తుంటారు.కొందరు భక్తులు మొక్కు రూపంలో స్వామివారికి చిల్లర నాణేలు శ్రీవారి హుండీలలో వేస్తుంటారు. అయితే ఇకపై నాణేలు బదులు సరికొత్తగా ముడుపు పత్రాల విధానం తీసుకురావాలని టీటీడీ ఆలోచన చేస్తోంది. ఇందు కోసం భక్తులకు కొత్తగా ముడుపు పత్రాలు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ పత్రాన్ని భక్తులు గర్భాలయం వెలుపల ఉన్న శ్రీవారి హుండీలో వేసి తమ మొక్కును చెల్లించుకునే విధంగా కొత్త విధానానికి టీటీడీ శ్రీకారం చుట్టనుంది.ఈ మేరకు నేడు జరిగే టీటీడీ పాలక మండలి సమావేశంలో చర్చించి.. అందరి ఆమోదం తో తుది నిర్ణయం తీసుకోనుంది.తిరుమల శ్రీవారి మొక్కులు.. కానుకలు చెల్లించేందుకు టీటీడీ కొత్త విధానం పైన కసరత్తు చేస్తోంది. ఇందు కోసం శ్రీవారి ముడుపు పత్రాలు ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. శ్రీవారిని ఏటా దాదాపు 2.5కోట్ల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు హుండీలో కానుకలు సమర్పించడమనే సంప్రదాయం వందల ఏళ్ల నుంచి కొనసాగుతోంది. టీటీడీ బడ్జెట్ లోనే ప్రధాన ఆదాయ వనరు కూడా హుండీనే.2025లో హుండీ ఆదాయం రూ.1,383 కోట్లు వచ్చింది. ఇటీవల కాలంలో నగదు రహిత లావాదేవీలకే ఎక్కువ మంది ప్రాధాన్యత ఇస్తున్నారు . దాదాపు ప్రతి ఒక్కరూ యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డు చెల్లింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా 'శ్రీవారి ముడుపు పత్రం' విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు టీటీడీ కసరత్తు చేస్తోంది. తిరుపతితో పాటు తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ముడుపు పత్రం కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు.తిరుమలలో శ్రీవారికి మొక్కులు చెల్లించే భక్తులు నాణేలకు బదులుగా ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, నెఫ్ట్ ద్వారా డబ్బుల్ని పంపిస్తే చాలు ఆ డబ్బులకు సరిపడా ముడుపు పత్రాలు ఇస్తారు. వాటిని తీసుకెళ్లి నేరుగా తిరుమల శ్రీవారి హుండీలలో వేయొచ్చు. ఈ విధానాన్ని అమలు చేస్తే భారీగా నాణేలు,డబ్బుల్ని తీసుకెళ్లే పని ఉండదని..భక్తులకు కూడా ఇబ్బందులు తొలగిపోతాయంటున్నారు. భక్తులు రూ.100 నుంచి రూ.లక్ష వరకు చెల్లించి ఈ ముడుపు పత్రాలను కొనుగోలు చేసేలా ప్లాన్ చేస్తున్నారు.ఈ ముడుపు పత్రాలను కొనుగోలు చేసిన వెంటనే శ్రీవారి ఖాతాకు డబ్బులు చేరినట్లే. కానీ భక్తులకు హుండీలో మొక్కులు చెల్లించాలనే విశ్వాసం ఉంటుంది.. అందుకే ఆ ముడుపు పత్రాన్ని హుండీలో వేసేలా సరికొత్త విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు.ముడుపు పత్రాలు మాత్రమే కాదు మరో ఆలోచన దిశగా టీటీడీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ప్రతి రోజూ లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. భక్తులు, దాతలు ఎస్వీ అన్నప్రసాద ట్రస్టుకు విరాళాలు ఇస్తుంటారు. టీటీడీ భక్తులు, దాతలు ఒక్కరోజు మొత్తానికి అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చును రూ.44 లక్షలుగా టీటీడీ నిర్ణయించింది.ఉదయం అల్పాహారానికి రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం రూ.17 లక్షలు, రాత్రి భోజనానికి రూ.17 లక్షలు కలిపి రూ.44 లక్షలు అవుతుంది. కొంతమంది ఈ మూడు అమౌంట్ లలో ఒకటి ఇస్తుంటారు. కొందరు భక్తులు ఇంత భారీ మొత్తంలో విరాళాలు ఇవ్వలేరు. అలాంటి వారి కోసం టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. పదిమంది, వందమంది భక్తులకు సరిపడా విరాళం ఇవ్వొచ్చు.. అప్పుడు వారి పేరుతో అన్నదానం చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.





## టీటీడీ ట్రస్టుకు రూ.కోటి విరాళం

తిరుమల, ఫిబ్రవరి 27,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన శ్రీమతి రాచమల్లు వెంకట సుజిత అనే భక్తురాలు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు

# 4నచలో విజయవాడ విజయవంతం చేయండి

చిత్తూరు ఫిబ్రవరి 27 మనం న్యూస్:జర్నలిస్టుల న్యాయపరమైన సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్ ) ఆధ్వర్యంలో వచ్చే నెల 4 వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం చిత్తూరు నగరంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు చలో విజయవాడకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయరాజ్ మీడియాతో మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, కార్మికబీమా, ఆరోగ్య బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికి ఏడాదిలో రెండుసార్లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ మాసపత్రికను పునరుద్ధరించాలని, ఉత్తమ ప్రతిభ చూపిన జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చి గౌరవించాలన్నారు. అదే విధంగా సమాచార శాఖను బలోపేతం చేసి అందరికీ పింఛన్లు మంజూరు చేయాలని, రైల్వే పాసులను పునరుద్ధరించాలని, వివిధ జర్నలిస్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసిన జర్నలిస్టులకు పింఛను సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, నిరాదరణకు గురైన జర్నలిస్టులకు భరోసా కల్పిస్తూ వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ మాట్లాడుతూ ... వచ్చే నెల 4 వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా నుంచి 500 మంది పైగా జర్నలిస్టులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ( ఏపీ బీజేఏ ) ప్రతినిధులు పాల్గొన్నారు.






శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి

### తిరుమల శ్రీవారికి హుండీ మొక్కులు ఇక డబ్బులే కాదు

# యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే ముడుపు పత్రాలు పొందొచ్చు.

తిరుమల, ఫిబ్రవరి 27,మనం న్యూస్: తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత మొక్కులు చెల్లించుకుంటారు. వెంకన్నకు హుండీల ద్వారా కానుల్ని సమర్పిస్తుంటారు.కొందరు భక్తులు మొక్కు రూపంలో స్వామివారికి చిల్లర నాణేలు శ్రీవారి హుండీలలో వేస్తుంటారు. అయితే ఇకపై నాణేలు బదులు సరికొత్తగా ముడుపు పత్రాల విధానం తీసుకురావాలని టీటీడీ ఆలోచన చేస్తోంది. ఇందు కోసం భక్తులకు కొత్తగా ముడుపు పత్రాలు అందుబాటులోకి తీసుకురానుంది. ఈ పత్రాన్ని భక్తులు గర్భాలయం వెలుపల ఉన్న శ్రీవారి హుండీలో వేసి తమ మొక్కును చెల్లించుకునే విధంగా కొత్త విధానానికి టీటీడీ శ్రీకారం చుట్టనుంది.ఈ మేరకు నేడు జరిగే టీటీడీ పాలక మండలి సమావేశంలో చర్చించి.. అందరి ఆమోదం తో తుది నిర్ణయం తీసుకోనుంది.తిరుమల శ్రీవారి మొక్కులు.. కానుకలు చెల్లించేందుకు టీటీడీ కొత్త విధానం పైన కసరత్తు చేస్తోంది. ఇందు కోసం శ్రీవారి ముడుపు పత్రాలు ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. శ్రీవారిని ఏటా దాదాపు 2.5కోట్ల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. స్వామి దర్శనం అనంతరం భక్తులు హుండీలో కానుకలు సమర్పించడమనే సంప్రదాయం వందల ఏళ్ల నుంచి కొనసాగుతోంది. టీటీడీ బడ్జెట్‌లోనే ప్రధాన ఆదాయ వనరు కూడా హుండీనే.2025లో హుండీ ఆదాయం రూ.1,383 కోట్లు వచ్చింది. ఇటీవల కాలంలో నగదు రహిత లావాదేవీలకే ఎక్కువ మంది ప్రాధాన్యత ఇస్తున్నారు . దాదాపు ప్రతి ఒక్కరూ యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డు చెల్లింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా 'శ్రీవారి ముడుపు పత్రం' విధానాన్ని ప్రవేశ పెట్టేందుకు టీటీడీ కసరత్తు చేస్తోంది. తిరుపతితో పాటు తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ముడుపు పత్రం కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు.తిరుమలలో శ్రీవారికి మొక్కులు చెల్లించే భక్తులు నాణేలకు బదులుగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, నెఫ్ట్ ద్వారా డబ్బుల్ని పంపిస్తే చాలు ఆ డబ్బులకు సరిపడా ముడుపు పత్రాలు ఇస్తారు. వాటిని తీసుకెళ్లి నేరుగా తిరుమల శ్రీవారి హుండీలలో వేయొచ్చు. ఈ విధానాన్ని అమలు చేస్తే భారీగా నాణేలు,డబ్బుల్ని తీసుకెళ్లే పని ఉండదని..భక్తులకు కూడా ఇబ్బందులు తొలగిపోతాయంటున్నారు. భక్తులు రూ.100 నుంచి రూ.లక్ష వరకు చెల్లించి ఈ ముడుపు పత్రాలను కొనుగోలు చేసేలా ప్లాన్ చేస్తున్నారు.ఈ ముడుపు పత్రాలను కొనుగోలు చేసిన వెంటనే శ్రీవారి ఖాతాకు డబ్బులు చేరినట్లే. కానీ భక్తులకు హుండీలో మొక్కులు చెల్లించాలనే విశ్వాసం ఉంటుంది.. అందుకే ఆ ముడుపు పత్రాన్ని హుండీలో వేసేలా సరికొత్త విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు.ముడుపు పత్రాలు మాత్రమే కాదు మరో ఆలోచన దిశగా టీటీడీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ప్రతి రోజూ లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. భక్తులు, దాతలు ఎస్వీ అన్నప్రసాద ట్రస్టుకు విరాళాలు ఇస్తుంటారు.

## పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్, కుప్పం 18వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహణ





కుప్పం, ఫిబ్రవరి 27 మనం న్యూస్:పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్, కుప్పం లో 18వ స్నాతకోత్సవం 27 ఫిబ్రవరి శుక్రవారం ఉదయం 11:00 గంటలకు కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పి. చంద్రశేఖర్ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ గౌరవ ఉపకులపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ వేడుకకు పి ఈ ఎస్ అసిస్టెంట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ భరత్ సురేష్ అధ్యక్షత వహించారు.వేదికపై డాక్టర్ హెచ్.ఆర్. కృష్ణరావు డీన్ & ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రమణ్య ఎన్.కె. , మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.ఎస్.ఎస్.ఆర్. ర్యాలి, వైస్ ప్రిన్సిపల్ ఆసినిలయారు. డీన్ & ప్రిన్సిపల్ హెచ్.ఆర్. కృష్ణరావు స్వాగత ప్రసంగం చేసి ముఖ్య అతిథి, గౌరవ అతిథులు, స్నాతకులు మరియు వారి తల్లిదండ్రులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. సంస్థ విద్యా ప్రమాణాలు, వైద్య సేవలు, పరిశోధన మరియు సమాజ సేవలో ఉన్న నిబద్ధతను వివరించారు.అధ్యక్ష ప్రసంగంలో భరత్ సురేష్ స్నాతకుల కృషిని అభినందిస్తూ, వైద్య వృత్తిలో నైతిక విలువలు, కరుణ, అంకితభావం మరియు జీవితాంతం నేర్చుకునే తత్వం అవసరమని పేర్కొన్నారు. ఆధునిక వైద్య సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, రోగి పట్ల చూపే మానవీయ దృక్పథమే వైద్యుని అసలు గొప్పతనమని అన్నారు.ముఖ్య అతిథిడాక్టర్ పి. చంద్రశేఖర్ స్నాతకోత్సవం అనేది కేవలం డిగ్రీ ప్రదానం మాత్రమే కాకుండా, కృషి, క్రమశిక్షణ, పట్టుదల మరియు సేవాభావానికి గుర్తింపని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను బలోపేతం చేయడంలో యువ వైద్యులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 167 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు మరియు 95 మంది పీజీ (ఎండీ/ఎంఎస్) విద్యార్థులకు పట్టభద్రుల సర్టిఫికెట్లు ప్రదానం చేయబడినవి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా డా. వి. దుర్గా గారికి గోల్ మెడల్ ప్రదానం చేయబడింది.చివరిగా సుబ్రమణ్య ఎన్.కె. కృతజ్ఞతా వచనాలు తెలియజేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ 18వ స్నాతకోత్సవం పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ వైద్య విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తూ, సమాజానికి సేవ చేసే నైపుణ్యం కలిగిన వైద్యులను తయారు చేయడంలో తన కట్టుబాటును మరోసారి ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమానికి అన్ని విభాగ అధిపతులు, అధ్యాపకులు, సిబంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు నిషేధంపై అవగాహన తలపులపల్లి

- భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో
- వేగవంతంగా క్లెయిమ్ ల పరిష్కారం
- ఈ తేది నాటికి జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉన్నారు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



(చిత్తూరు, ఫిబ్రవరి 27 ,మనం న్యూస్):–ఈ రోజు వరకు జిల్లాలో 15,77,743 మంది ఓటర్లు ఉన్నారనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారుశుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందుజిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయుచున్నామని అందుకు రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను సలహాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపార జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించుకోవచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 85% మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారుఅన్ని రాజకీయ పార్టీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా BLAలను వెంటనే నియమించడానికి కసరత్తు చేయాలని సూచించారుప్రస్తుతం మన జిల్లా 2002–2025 ఎన్నికల జాబితాతో SIR మ్యాపింగ్ లో 74.45% పురోగతిని సాధించడం జరిగిందని తెలిపారు ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు సంబంధించి15,77,743మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పోలింగ్ స్టేషన్లో 1776 ఉన్నాయని తెలిపారు18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ వేగవంతంగాజరుగుతున్నదని పేర్కొన్నారు ECI వెబ్ సైట్ లో రోజువారీ పురోగతిని ప్రకటించి చున్నామని తెలిపారుమొత్తం క్లైములు 6571 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు, form 6 – 1071,Form 7–798,form8–4702 పెండింగ్లో ఉన్నాయనిపొలిటికల్ పార్టీ వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి ఎన్ ఉదయ్ కుమార్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ కల్లూరి బాల సుబ్రమణ్యం, ఏవో వాసుదేవన్, ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో పన్నీర్ సెల్వం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతకు ఘన నివాళి అర్పించిన..

- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ఎస్ ఆర్ పురం ఫిబ్రవరి 27 మనం న్యూస్.. మండలం లోని క్షీరసముద్రం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురై మరణించడం జరిగింది. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ ఆవిరిభం నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేతల కోల్పోవడం బాధగా ఉందని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి వ్యక్తం చేశారు. బాధితు కుటుంబానికి అన్ని విధాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ తాను అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపా ధ్యక్షులు గురవారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, రాష్ట్ర మేధావులు విభాగం కార్యదర్శి రజిని, జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సామ్రాజ్ నాయకులు రవి, రఘు, బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నల్లగంగమ్మ తల్లిఫోటో స్టూడియోప్రారంభించిన మేనేజర్



పీలేరు పిబ్రవరి 27మనం న్యూస్: PMEGP సబ్సిడీ స్కీమ్ కింద ప్రియాంక అనే మహిళకు రుణం మంజూరుచేసి నగ్రామీణ బ్యాంక్ –దొడ్డిపల్లి బ్రాంచ్, చిత్తూరు రోడ్డు ఆ బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో నూతనంగా ఏర్పాటైన ఫోటో స్టూడియో ప్రారంభ కార్యక్రమంకు బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా ఫోటో స్టూడియోను ప్రారంభించడంజరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీ రాయితీలతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రుణాలు తీసుకుంటూ, బ్యాంకుకు సక్రమ రీ పేమెంట్లు చెల్లిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫోటో స్టూడియో ప్రొప్రైటర్ ప్రియాంక, ఆమె భర్త వెంకటేష్, యం.యస్ యం. ఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కోఆర్డినేటర్ ఈపూరి ఆంజనేయులు, పీలేరు డివిజన్ సాధన సమితి నాయకులు సుధాకర్ బాబు, ఏ. శ్రీనివాసులు, నాగరాజు మహిళలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.[8:09 PM, 2/27/2026] +91 99634 80220: గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మినా తాగిన తాటతీస్తాం వారి జీవితం జైలుకే పరిమితం..ఎస్సై సుమన్గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి..పల్లె నిద్రలో ఎస్ఐ సుమన్

ఎస్ ఆర్ పురం ఫిబ్రవరి 27 మనం న్యూస్..చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలతో ఎస్ఆర్ పురం మండలం ఎ యం పురం ఆది ఆంధ్ర వాడ గ్రామంలో ఎస్సై సుమన్ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మండల ఎస్సై సుమన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మిన తాగిన తాటతీస్తాం... వారి జీవితం జైలుకే పరిమితం అవుతుందని ఎస్ఆర్ పురం మండల ఎస్సై సుమన్ ఘాటుగా హెచ్చరించారు..గ్రామాల్లోగంజాయి, నాటు సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు అలాగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు, గ్రామాల్లో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టాలకు వ్యతిరేకంగా ఏదైనా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, అలాగే గ్రామాల్లో ప్రశాంతత వాతావరణంతో మెలగాలని అప్పుడే మీ పిల్లలు ఉన్నత స్థితికి ఎదగగలరని తెలిపారు.. విద్యార్థులు

## జనసేన "ఉద్యమి " సభ్యత్వనమోదు

- చిత్తూరుఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య



పూతలపట్టు ఫిబ్రవరి 27 మనం న్యూస్:జనసేన పార్టీ చేపట్టిన ఉద్యమి సభ్యత నమోదు కార్యక్రమం గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమైందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉద్యమి సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగిందని ఆయన అన్నారు జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం కొరకు అధిక సంఖ్యలో యువకులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు ఉద్యమి సభ్యత్వ నమోదును మహాశివరాత్రి పర్వదినాన పార్టీఅధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు సభ్యత నమోదు సందర్భంగా పవన్ కళ్యాణ్ రెండు కోట్లు విరాళంగా అందించి సభ్యత్వం స్వీకరించడం జరిగిందన్నారు సభ్యత్వం నమోదు జరుగుతుందని అని తెలియజేశారు ఉద్యమసభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టిన తొలిరోజే లక్ష మంది సభ్యత్వం తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు ఉత్సాహంతో ప్రారంభమైన జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం అట్టహాసంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని ఆయన తెలియజేశారు ముఖ్యంగా యువత ముందుకొచ్చి సభ్యత్వ నమోదు తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు పార్టీ నేతలు ప్రజాప్రతినిధులతో కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలియజేశారు 25 నియోజకవర్గాల పార్లమెంట్ కోఆర్డినేటర్లు తమకు అప్పగించిన నియోజకవర్గంలో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు సాదిక్ లకు సభ్యత్వ నమోదుపై నిర్దేశం చేశారు జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 26వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. పూతల పట్టు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించబడినట్లు పేర్కొన్నారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి జనసేన కార్యకర్త అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి భరోసాను అందించే ఒక విశ్వసనీయ కార్యక్రమమే ఈ ఉద్యమి సభ్యత్వమని వివరించారు. జనసేన పార్టీని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వాన్ని స్వీకరించాలని సూచించారు. సభ్యత్వం పొందడం అనేది జనసేన పార్టీకి మనం అందించే నైతిక మద్దతు భరోసా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్యతో పాటు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు

## ఏఎస్ఐ శేఖర్ సేవలు మరువలేనిది: పూతలపట్టుసీఐ గోపి!



పూతలపట్టు ఫిబ్రవరి 27 మనం న్యూస్:పూతలపట్టు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ శేఖర్ సేవలో మరువలేనిదిని సీఐ గోపి కొనియాడారు ఏ ఎస్ ఐశేఖర్ శుక్రవారం పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ గోపి మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా పోలీసు వృత్తిలోతన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ నేటి సమాజంలో ఎన్నో ఉడుదుడుకులు ఎదుర్కొనితోటి సిబ్బందితో ఎలా మెలగాలో తెలుసుకుని అన్ని విధాల ప్రజలకు న్యాయం చేయడం ఆయన యొక్క గొప్పతనం అని గోపి కొనియాడారు ఉద్యోగం అన్నాక పదవీ విరమణ తప్పదని ఆయన తెలియజేశారు ఆయనకు శుక్రవారం పూతలపట్టు పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బంది మొత్తం పాల్గొని ఆయనకు ఘనంగా సత్కారం చేసి జ్ఞాపకం అందించారు ఆయన శేష జీవితాన్ని భార్య బిడ్డలతో మనవళ్ళు మనవరాలు తో సుఖసంతోషంగా గడపాలని ఆయన ఆ దేవుని ప్రార్థించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పత్రిక విలేకరులు పాల్గొనడం జరిగింది


## చందం పాఠశాలలోవార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎఫ్ మునిరత్నం



కుప్పం ఫిబ్రవరి 27 మనం న్యూస్:కుప్పం మండలం పరిధిలోని చందం గ్రామం జెడ్ పిహెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులను అభినందించడం ఆనందంగా అనిపించింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు మరియు నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించాను.రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు మరియు విద్యార్థుల భవిష్యత్ కు ప్రాధాన్యతనిచ్చే పథకాలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నాను. అలాగే విద్యా రంగంలో మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో చేపడుతున్న ఆధునిక విద్యా సంస్కరణలు పాఠశాలల పురోగతికి దోహదపడుతున్నాయని వివరించారువిద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని సూచించారు.

## గ్రామ స్థాయిఅభివృద్ధికి కె ఎస్ ఎస్ సభ్యులుకీలక పాత్ర పోషించాలి

- ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం ఫిబ్రవరి27 మనం న్యూస్:కుప్పం మండలం సంబంధించిమిట్టపల్లి గ్రామంలో నిర్వహించిన కె ఎస్ ఎస్ సమావేశంలో, రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు డోర్ టు డోర్ వెళ్లి వివరించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మరియు ప్రజలకు అందుతున్న సేవలను విస్తృతంగా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించబడింది. మహిళా సాధికారత మరియు గ్రామ స్థాయి అభివృద్ధికి కె ఎస్ ఎస్ సభ్యులు కీలక పాత్ర పోషించాలని , అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

# మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వం

- మినీ గురుకులంలో ఘనంగా విద్యార్థుల జన్మదిన వేడుకలు





తిరుపతి : అందరికీ ఆప్తుడు, కల్మషం లేని గొప్ప వ్యక్తి, కష్టమన్న వారికి సాయం చేసే మహోన్నత వ్యక్తి ఎవరో కాదు మన మయూరి శ్యామ్ యాదవ్. గూడూరు పట్టణంలో పుట్టి ,పుట్టిన ఊరిలో తనకు చేతనైనంత సాయం చేయాలన్న గొప్పదనంతో ఎంతోమంది పేద విద్యార్థులకు, అనాధ శరణాలయాలకు ,దేవాలయాలకు, వృద్ధులకు ఎంతోమందికి సాయం చేస్తున్న దయా హృదయుడు మన శ్యామ్ యాదవ్. గూడూరు పట్టణంలోని మినీ గురుకులం పాఠశాల నందు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో ప్రతి నెల, ఆ నెలలో పుట్టినరోజు కలిగిన విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలను తానే స్వయంగా గురుకులం కి వెళ్లి విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసే విద్యార్థుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారు. ఇదే కాకుండా పట్టణంలోని వృద్ధాశ్రయాలు, అనాధశ్రయాలకు తనవంతుగా ప్రతినెల పండ్లు ,బియ్యం తదితర వస్తువులు అందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్న వ్యక్తి మన మయూరి శ్యామ్ యాదవ్. ప్రపంచ యన్ జి ఓ దినోత్సవం పురస్కరించుకుని శ్రీ కృష్ణ సేవా సమితి దాతృత్వంతో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మినీ గురుకులంలో పిల్లలకు జన్మదిన వేడుకలు నిర్వహించటం చాలా సంతోషాన్నిచ్చిందని శ్రీ కృష్ణ సేవా సంస్థ అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్ ,కడివేటి చంద్రశేఖర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా

---

### మాదకద్రవ్యాల వినియోగంపై

# డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి...

- జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలి....
- ఎన్జీవోల సమన్వయంతో డి-అడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి....
- ....జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




మదనపల్లి, ఫిబ్రవరి 27, మనం న్యూస్.

మాదకద్ర వ్యాధి వినియోగంపై డ్రోన్లతో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, మాదకద్రవ్యాల వినియోగంపై జీరో టోలరెన్స్ తో కలిపి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లాలో కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని వినియోగించకుండా చర్యలు చేపట్టాలని ఎన్జీవోల సమన్వయంతో డిఎడిక్షన్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాదకద్రగాలపై జిల్లాలో చేపడుతున్న వివిధ అవగాహన కార్యక్రమాలను, డ్రోన్లను వినియోగించుకొని చేపట్టిన కార్యక్రమాలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అన్నమయ్య జిల్లాలోని పాఠశాలలు కళాశాలలలో మాదకద్రకాలపై సుమారు 600కు పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని 3k రన్ లాంటి కార్యక్రమాలు నిర్వహించామని వీటిని గ్రామాల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామన్నారు. 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదులు చేయవచ్చన్న అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మదనపల్లిలో వ్యసన విముక్తి కేంద్రం (De-Addiction) ఏర్పాటు చేయడం అవసరం ఉందని జిల్లా కలెక్టర్కు వివరించగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అధికారులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రోన్లను వినియోగించుకొని మాదకద్రవ్యాలను వాడే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన కుక్కలను వినియోగించుకొని బస్సు స్టేషన్స్ వంటి ప్రాంతాలలో గంజాయిని వాడే వారిని మరియు రవాణా చేసే వారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల వద్ద మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఇటీవల ఒక పాఠశాల వద్ద కూల్ లిప్ అనే నికోటిన్ పదార్థాన్ని అమ్ముతుండగా పోలీసులు గుర్తించారని తమిళనాడు ప్రభుత్వం ఇటీవలే కూల్ లిప్ ను నిషేధించిందని జిల్లా ఎస్పీ కలెక్టర్కు వివరించగా అన్ని పాఠశాలలు మరియు విద్యాసంస్థలలో కూల్ లిప్ నికోటిన్ పదార్థాన్ని నిషేధించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈగల్ వ్యవస్థ వజ్రప్రహార అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఇటీవలే ముఖ్యమంత్రివర్యులతో సమావేశంలో మాదకద్రగాల నిర్మూలన గురించి చర్చించడం జరిగిందని మాదకద్రవ్యాల పై జీరో టోలరెన్స్ ఉండాలని ముఖ్యమంత్రివర్యులు సూచించినట్లుగా పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటు అయ్యేంతవరకు జిల్లాలోని ఎన్జీవో లతో మాట్లాడి డి-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయాలని, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని కౌన్సిలింగ్ అనంతరం తమ ఇంటికి పంపిన తర్వాత వారిపై దృష్టి పెట్టి మళ్లీ బానిసలు కాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

---

# పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు సమయానికి చార్జ్ షీట్లు దాఖలు చేయాలి.

- మహిళలు, బాలలు, పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి – అలసత్వానికి తావులేదు.
- సైబర్ నేరాలు, గాంజా నియంత్రణలో “జీరో టోలరెన్స్” విధానం.
- డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీల కట్టుదిట్టమైన అమలు.





తిరుపతి. 27: తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ఈ రోజు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ గారు జిల్లా స్థాయి పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్ష (Crime Review) సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన వివిధ నేరాలపై సవివరంగా సమీక్షించి, దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో మహిళలు, బాలికలు మరియు బాలలపై నేరాలు, పోక్సో కేసులు, సైబర్ నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, హత్యలు, దోపిడీలు, చోరీలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, గ్రీవెన్స్ పిటిషన్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, అరెస్టుల స్థితి, సాక్ష్యాధారాల సేకరణ, ఫోరెన్సిక్ నివేదికలు, చార్జ్ షీట్ల దాఖలు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, న్యాయస్థానాలలో సమయానికి చార్జ్ షీట్లు దాఖలు చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు మరియు బాలలపై జరిగే నేరాలపై ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని స్పష్టం చేశారు.మిస్సింగ్ కేసుల విషయంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా, వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాలన్నారు. బాలిక మిస్సింగ్ కేసులలో వయస్సు వంటి అనవసర ప్రశ్నలు అడగకుండా, ముందుగా కేసు నమోదు చేయాలని, పాత నాన్-ట్రేసబుల్ కేసులను డీఎస్పీలు ప్రత్యేక దృష్టితో ట్రేస్ చేయాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల నేరాలు మరియు సంఘవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని . యువత జీవితాలను నాశనం చేసే ఈ తరహా నేరాలపై జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందనీ అన్నారు. అవసరమైతే PIT NDPS Act, PD Act వంటి కఠిన చట్టాలను ప్రయోగించి నిందితులకు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి అతిక్రమించే వారిపై కఠిన చర్యలతో పాటు PIT NDPS Act క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గాంజా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి “జీరో టోలరెన్స్” విధానాన్ని అమలు చేయాలని, లా అండ్ ఆర్డర్, రౌడీయిజం, ప్రాపర్టీ అఫెన్సెస్, బాడిలీ అఫెన్సెస్ అంశాలలో క్రైమ్ రేటు తగ్గించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రతిరోజు డీఎస్పీ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు, బస్సులు, లారీలు వంటి భారీ వాహనాల విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు.

రౌడీషీటర్లను కేవలం పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చి పంపకుండా, వారి కదలికలపై ఖచ్చితమైన మానిటరింగ్ ఉండాలని, బీట్ కానిస్టేబుల్ వ్యవస్థ బలోపేతం చేయాలని, నైట్ బీట్ విధులపై పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. స్టేషన్ల పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసరమైతే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

పీజీఆర్ఎస్ లో వచ్చే పిటిషన్లను వెంటనే పరిశీలించి, సంబంధిత ఎస్ఐ/సీఐ/డీఎస్పీ స్థాయిలో బాధ్యత నిర్ధారించుకుని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు సమాచార సేకరణ, లీగల్ అంశాలపై అవగాహన, బందోబస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

డ్రోన్ల వినియోగాన్ని బందోబస్తు మరియు ఇతర ప్రత్యేక కార్యక్రమాల్లో పెంచాలని, స్టేషన్ స్థాయి అధికారుల మధ్య సమన్వయం మెరుగుపరచాలని, ట్రైనింగ్ ఎస్ఐలు తమ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని పేర్కొన్నారు. స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా, ఓర్పుతో వ్యవహరించి, పోలీస్ శాఖపై విశ్వాసం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి, రథసప్తమి మరియు శ్రీకాళహస్తి మహా శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా విధులు నిర్వర్తించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. భారీ భక్తజన సందోహం మధ్య సమన్వయంతో శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించినందుకు వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా





## వైఎస్ఆర్సిపి జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గా చంద్రశేఖర్



ఎస్ ఆర్ పురం ఫిబ్రవరి 27 మనం న్యూస్... మండలం లోని పుల్లూరు ఎంపిటీసీ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ, రైతుల కోసం తాను చేసిన పోరాటాన్ని హర్షిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుల్లూరు ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ గారిని చిత్తూరు జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ పదవు రావడానికి కృషిచేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భువన కరుణాకర్ రెడ్డి, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కృపా లక్ష్మి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ ఉన్నత పదవులు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసి, ఇన్చార్జి కృపా లక్ష్మినీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్నకు బహుమతిగా అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి నవరాత్రి ఉత్సవలలో అలరించిన హరికథ

- హరికథ ఉభయదారుడిగా వ్యవహరిస్తున్న మాజీ వాటర్ షెడ్ చైర్మన్ గుణశేఖర్ నాయుడు



స్ ఆర్ పురం ఫిబ్రవరి 27 మనం న్యూస్..మండలం లోని మం గుంట గ్రామములో వెలిసిండు శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పదకొండ వ నవరాత్రి ఉత్సవాల్లు భాగంగా శుక్రవారం గరుడ వాహనం పై స్వామివారికి అభిషేకము కళ్యాణోత్సవం ధ్వజ రోహణం బలిహరణం మంగళహారతి నిర్వహించి అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అర్చకులు వెంకటాచలపతి అయ్యంగార్ చే పంచిపెట్టారు. నవరాత్రి ఉత్సవాల్లో హరికథ కాలక్షేపం ఉభయ దారుడు పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన మాజీ వాటర్ షెడ్ చైర్మన్ శ్రీమతి మోహన గుణశేఖర్ నాయుడు వారిచే తొమ్మిది రోజులు హరికథా కాలక్షేపం ఉభయ దారులు గా వ్యవహరించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ రంగానికి ఏ ఐ టెక్నాలజీ జోడిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు



రామచంద్రాపురం :ఔషధ రంగానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను జోడిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఫార్మసిస్టుల 2026 ఫార్మా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వార్షికోత్సవాన్ని టెక్నో, సాంస్కృతిక, క్రీడ విభాగాలుగా క్రీడ పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నిరంజన్ బాబు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఎంతో ఒత్తిడితో ఉండిన వార్షికోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫార్మసీ రంగానికి ఏ ఐ టెక్నాలజీని ఏ విధంగా అనుసంధానం చేయాలనే విషయం పైన పలు కళాశాలల ఫార్మసీ నిపుణులు వివరించారు.ఈ వార్షికోత్సవంలో పాల్గొన్న వివిధ ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు వాలీబాల్, బాల్ బ్యాట్మెంటన్, కబడ్డీ, చెస్ వంటి క్రీడలలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. సంగీత,నృత్య నాటక పోటీలు ఏర్పాటు చేసి న్యాయ నిర్ణీతల ద్వారా ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేశారు. సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి యాజమాన్యం వార్షికోత్సవ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు ఫార్మసీ కళాశాలల నిపుణులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసులకు అధునాతన డ్రోన్ ను వితరణ చేసిన శ్రీ లోచన్ శ్రీరామ్.



ఈరోజు చిత్తూరు జిల్లా ఎస్పీ గారి కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, IPS గారి చేతుల మీదుగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లోచన్ శ్రీరామ్ గారు ASP డా.తరుణ్ పహ్వా, IPS గారి సమక్షంలో చిత్తూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ నెట్టికంటయ్య గారికి DJI Air 3S డ్రోన్(Advance Technology) ను అందజేశారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి, IPS గారు మాట్లాడుతూ చిత్తూరు పోలీసు శాఖ చేపడుతున్న స్మార్ట్ పోలిసింగ్ కార్యక్రమాలకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ లోచన్ శ్రీరామ్ గారు భాగస్వాములవడం ఆనందకరమని తెలిపారు.ప్రజా భద్రతే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న ఈ సమయంలో డ్రోన్ వితరణ పోలీసుల పనితీరుకు మరింత బలం చేకూరుస్తుందని, పోలీసు శాఖకు సహకరించిన శ్రీ లోచన్ శ్రీరామ్ గారికి ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చిత్తూరు పోలీసులు ఈ డ్రోన్ ను ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, బహిరంగ ప్రదేశాలు వంటి నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తాన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటూ, నేర నియంత్రణలో భాగంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై 24 గంటల పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ IPS డా. తరుణ్ పహ్వా, 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ నెట్టికంటయ్య గారు పాల్గొన్నారు.

మనం



## జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించిన కలెక్టర్

- త్వరగా ప్రతిపాదనలు సిద్ధంగా చేసి పంపించాలి : జిల్లా కలెక్టర్




తిరుపతి, ఫిబ్రవరి 27 మనం న్యూస్: అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీలాదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ అన్ని నియోజ కవర్గాలు, జిల్లా కు సంబంధించిన ప్రాధాన్యత పనులపై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, ఆర్ డి ఓ లు, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని నియోజక వర్గాలు, జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యత పనులపై సమీక్షించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని తెలిపారు. ఆర్ అండ్ బి ,ఇరిగేషన్, తుడా, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించిన ప్రాధాన్యత గల పనులకు సంబంధించి రోడ్డు నిర్మాణ పనులు, ఇరిగేషన్ పెండింగ్ పనులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాజెక్ట్స్ ల భూసేకరణ, రైల్వే , జాతీయ రహదారుల ప్రాజెక్టు పనులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు, తదితర దీర్ఘకాలిక పెండింగ్ పనులు వివరాలు ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని త్వరితగతిన సిద్ధం చేసి పంపేలే చూడాలని తెలిపారుఈ కార్యక్రమంలో టిడ్కో ఈ ఈ దేవిక, సి పి ఓ... కలెక్టరేట్ ఏవో ఎ ఓ, సెక్షన్ సూపర్నెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేపల్లి మండలం ఆమునుగుంట పంచాయతీ పులికోన వంక యానాది కాలనీ లో క్షుద్ర పూజల



కలకలం. చౌడేపల్లి ఫిబ్రవరి 27 మనం న్యూస్: మండలంలోని ఆమినిగుంట పంచాయతీ పులికోన వంకలో క్షుద్ర పూజల కలకలం రేపింది ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లే మార్గంలో గుర్తు తెలియని వ్యక్తులు పలు రకాలతో ముగ్గులు నిమ్మకాయతో రక్తం తడిసిన నేల ఇలాంటి గుర్తులు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని క్షుద్ర పూజలతో గ్రామానికి అరిష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు ఇటీవల కాలంలో ఇలాంటి దృశ్యాలు కనిపిస్తుండడంతో పిల్లలు వృద్దులు పిల్ల నుంచి బయటకు రాకుండా బిక్కు బిక్కుమంటూ ఇళ్లలోనే ఉండాల్సి వస్తుంది. అధికారులు రాజకీయ నాయకులు కల్పించుకొని మాకు న్యాయం చేయండి అని యానాదులు తెలుపుతున్నారు.

## వినాయక స్వామి నీ దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 27 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని శుక్రవారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద స్వామివారిని దర్శించుకున్నారువారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపరిడెంట్ కోదండపాణి, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు

## త్వరలో చిత్తూరు పట్టణంలోని ప్రారంభించబోయే కేంద్రీయ విద్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



బంగారుపాళ్యం చిత్తూరు ఏప్రిల్ 27 మనం న్యూస్. జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ త్వరలో చిత్తూరు పట్టణంలోని నూతనంగా ప్రారంభించబోయే కేంద్రీయ విద్యాలయం పనులను జిల్లా కలెక్టర్ సుమంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణం పనులు. తరగతి గదులు సదుపాయాలు. తాగునీరు. పరిశుద్య. భద్రత. ఏర్పాట్లు తదితర అంశాలపై ఆయన పరిశీలించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో. నిర్ణీత గడువులోని పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన విద్య వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. విద్యార్థులకు అన్ని వసూలు ఏర్పాటు చేసే విధముగా అధికారులు ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు

## జగన్ ను కలిసిన ముదివేడు ఫిరోజ్ ఖాన్



కురబలకోట, ఫిబ్రవరి 27, మనం న్యూస్ : వైయస్సార్సిపి అధినేత వైఎస్ జగన్ ను మండలంలోని వైఎస్సార్ సీపీ కీలక నాయకులు ముదివేడు ఎం. ఫిరోజ్ ఖాన్ మర్యాద పూర్వకంగా బెంగళూరులో కలిశారు. బెంగళూరు విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిరోజ్ ఖాన్ ను జగన్ ఆప్యాయంగా పలకరించారు. జగన్ ను కలిసి శాలువతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. మళ్లీ ముఖ్య మంత్రి కావాలని రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు గావిస్తున్నట్లు జగన్ కు ఈ సందర్భంగా ఫిరోజ్ ఖాన్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం జగన్ మళ్లీ ప్రజల ఆశీస్సులతో సీఎం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## అస్తవ్యస్తంగా దామినేడులో డ్రైనేజి



తిరుపతి ఫిబ్రవరి27 మనం న్యూస్:తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధి లోని దామినేడులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.స్థానిక పంచాయతి అధికారులకు పలు దపాలు ఫిర్యాదు చేసిన స్పందన లేదు. ఇళ్ల మధ్యలో మొరుగునీటి ప్రవాహం ఏళ్ళ తరబడి కొనసాగుతోంది.దీంతో దోమలు, క్రిమి కీటకాలు ప్రబలుతున్నాయివ్యాధులు పెరుగుతున్నాయి.ప్రతి ఇంట్లో అనారోగ్యంతో బాధపడుతున్నారు.సైడ్ కాలువలు లేక ఈ దుస్థితి ఏర్పడుతుంది.అండర్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. దాంతో డ్రైనేజీ నీరు వీధుల్లో పొంగి పొర్లుతున్నాయి. పంచాయతీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదు.జిల్లా ఉన్నతాధికారులైన స్పందించాలని దామినేడు ప్రజలు కోరుతున్నాం.

## జనసేన సభ్యత్వం కార్యకర్తకు భరోసా

- ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే
- కళ్యాణం శ్రీనివాస్.




పీలేరు ఫిబ్రవరి 27 మనం న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పీలేరు నియోజకవర్గపు సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం ఉదయం పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు అతికారి కృష్ణకు పీలేరు ఇంచార్జ్ దినేష్ జిల్లా కార్యదర్శి కలప రవి, మండల ఉపాధ్యక్షులు గురు మోహన్ ధన శేఖర్ కార్యదర్శి గజేంద్ర, మహేష్ కొమ్మిశెట్టి సుధాకర్, రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఆటోలతో ర్యాలీగా సమావేశం వరకు వెళ్లారు. అనంతరం జరిగిన సమావేశంలోమండల కేంద్రమైనపీలేరు లో రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథి కళ్యాణం శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమిలుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పీలేరు నియోజక కలికిరి కలకడ వాయల్పాడు కె.వి పల్లి గుర్రంకొండ మండలాల నుండి జనసైనికులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన అన్నదానానికి

- 1,11,111 రూ అందించిన దాత



పూతలపట్టు కానిపాకం ఫిబ్రవరి 27 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదాన ట్రస్ట్ కివిరాళం – 1,11,111/రూపాయలు, ఆలయ అధికారులకు చెక్కునందించారుపాకాల దిషిత, మోనీష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, కోళ్లపల్లి, ఐరాల మండలం వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## కామాక్షమ్మ పురంలో సీనియర్ నాయకుడు గంగన సాయి జన్మదిన వేడుకలు

- మాజీ జడ్పీ చైర్మన్ వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు




బంగారుపాలెం ఫిబ్రవరి 27 మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని శుక్రవారం ఉయం 9 గంటల ప్రాంతంలో కీర మంద పంచాయతీ కామాక్షి పురం కి చెందిన సీనియర్ నాయకులు మునిరత్నం కుమారుడుగౌతమ్ వారి కుమారుడు గగన్ సాయిజన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మరియు రాష్ట్ర పాలయకరి విభాగం అధ్యక్షులు ఎం.బి. కుమార్ రాజా,ఈ కార్యక్రమంలో మాజీ కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, మొగిలి సర్పంచ్ మనోహరి చంద్రశేఖర్ రెడ్డి,కీరమంద సర్పంచ్ రాజా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా,త్యాగరాజులు,నరసింహా రెడ్డి,నాయకులు బిస్లరి కుమార్, సాంబయ్య, నరసింహులు,ప్రకాష్ గౌడ్,రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యాన్ని బలి చేస్తున్న బాల్య వివాహాలు..!!

- ఇదొక సామాజిక అనర్థం
- అన్నమయ్య జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ చల్లా నాగరత్న



కురబలకోట, ఫిబ్రవరి 27, మనం న్యూస్:బాల్య వివాహాల నిర్మూలన తమ లక్ష్యాలలో ఒకటని జాతీయ ఎంఆర్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరెప్షన్ అసోషియేషన్ అన్నమయ్య మహిళా విభాగ జిల్లా నూతన చైర్మన్ చల్లా నాగరత్న స్పష్టం చేశారు. శుక్రవారం కురబలకోటలో ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం అనేది కేవలం ఒక సామాజిక అనర్థం మాత్రమే కాదని, అది చిన్నారుల కలలను చిదిమేసే క్రూరమైన వ్యవస్థ అని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండాలి గానీ, పెళ్లి కంకణాలు కాదన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు విద్యను కోల్పోవడమే కాకుండా ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు.గ్రామాల్లో ఇంకా జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అధికంగా బాల్య వివాహాలు నమోదవుతున్న గ్రామాలను గుర్తించి అక్కడ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, సరైన ఆరోగ్యం, భద్రత కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే జాతీయ లక్ష్యానికి అనుగుణంగా ప్రజల్లో చైతన్యం పెంచడం అత్యవసరమన్నారు.బాల్య వివాహాల సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అధికార యంత్రాంగం సహకారంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు

## జనసేన పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి...

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 27: దాడి చేసిన వారిని విచారించి వారి వెనుక



ఉన్నటువంటి కుట్ర దారులను పై చర్యలు తీసుకోవాలి రాష్ట్ర పోలీస్ శాఖ వారిని కోరిన జనసేన పార్టీ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి మంగళ గిరి జనసేన పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని వారి వెనుక ఉన్నటువంటి కుట్ర దారులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పోలీస్ శాఖ వారిని కోరారు జనసేన పార్టీ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి రాయచోటి పట్టణంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు అనునిత్యం ప్రజా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నటువంటి జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడడం చాలా బాధాకరం అన్నారు. ఇందుకు కారుకులైన వారిని, ప్రోత్సహిస్తున్న వారిని కూడా పోలీసులు త్వరలోనే శిక్షించాలని మేము రాయచోటి జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా బాధితులపై కఠినమైనటువంటి చట్టాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ప్రదీప్, పవన్, విజయ్, రెడ్డి ప్రసాద్, కొండ, దినేష్, సంజీవ తదితరులు లు పాల్గొన్నారు.

## పెత్తందారుల చేతుల్లో ప్రభుత్వ భూములు

- పేదలకు పంచాలని. సిపిఐ డిమాండ్.



బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 27,మనం న్యూస్,తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో గాజుల పెళ్లూరు.. కంచన పుత్తూరు. నీరుపాక్ కోట, పెద్ద పాలు వేడు,ఆలతూరు,పుట్టేరి తదితర రెవెన్యూ గ్రామాలలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు పెత్తందారుల చేతిలో ఉన్నాయని ఈ భూములను పేదలకు ప్రభుత్వం పంచే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాడుతుందని. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ సమితి కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు బి ఎన్ కండ్రిగ మండలంలోని పేదలకు చెందవలసిన భూములు రాజకీయ బాధితుల పేరుతో మాజీ సైనికుల పేరుతో బినామీ పట్టాలని సృష్టించి ఆ భూములను లిటిగేషన్లు ఇరికించి కోర్టులో ఉన్నాయని రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారని.గిరిజనుల స్మశానాలను దళితుల ఆక్రమణలో ఉన్న సాగు భూములను రాజకీయ పలుకుబడి కలిగిన పెత్తందారులు ఈ భూములను దురాక్రమలకు పూనుకుంటున్నారని రెవెన్యూ అధికారులు దీనికి వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ మండలంలోని వందలాది ఎకరాల భూములు స్థానిక ఇతరులు అనర్హులు డబ్బున్న మహారాజుల చేతుల్లో ఉన్నది వాస్తవమేనని దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ భూ పోరాటాలు నిర్వహించి అనేక గ్రామాలలో భూములు పంచడం జరిగిందని అని తెలియజేశారు అలాగే మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న బత్తినయ్య గిరిజన సెంటర్ లక్ష్మీపురం గిరిజనులకు స్మశానాన్ని పెత్తందారులు దురాక్రమణకు పూనుకుంటున్నారని రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సామాజిక అవసరమైన స్మశానాన్ని గిరిజనులకు అప్పజెప్పాలని అలాగే వి.ఎస్ పురం భూ సమస్యను పరిష్కరించాలని. కలవనం బేటి దళితులకు సర్వే నంబర్ 252లో ఇళ్ల పట్టాలి వాళ్ళని ధర్మయ్య డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ మండల కమిటీ సహాయ కార్యదర్శి చింతపూడి రమణయ్య సభ్యులు చుక్కలింగం సుబ్రహ్మణ్యం షణ్ముగం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట పట్టణం లోని రాజా పాల డిపోలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు.

- పాల నమూనాల సేకరణ మరియు నాణ్యత పరిశీలన...



మనం ఫిబ్రవరి 27:రేణిగుంట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల రాజా పాల డిపోలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ఆహార కమిషనర్ వీరపాండ్యన్ ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా పాల కల్తీ జరుగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగానే శ్రీకాళహస్తి, తిరుపతి మరియు రేణిగుంట వంటి ప్రధాన ప్రాంతాల్లోని పాల కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ నేతృత్వంలో ఈ దాడులు కొనసాగుతున్నాయి. తనిఖీల్లో భాగంగా అధికారులు రాజా పాల డిపో నుండి విడి పాల నమూనాలను (శాంపుల్స్) సేకరించి, అక్కడికక్కడే ప్రాథమిక నాణ్యత పరీక్షలు చేపట్టారు. ప్రస్తుతం సేకరించిన పాల నమూనాల్లో ఎటువంటి కల్తీ ఆనవాళ్లు లేవని, నాణ్యత పర్వాలేదని అధికారులు ప్రాథమికంగా వెల్లడించినప్పటికీ, వీటిని మరింత లోతుగా విశ్లేషించేందుకు ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. ఈ శాంపుల్స్ యొక్క పూర్తిస్థాయి పరీక్షా ఫలితాలు మరియు తుది నివేదిక మరో 14 రోజుల్లో వెల్లడవుతుందని, అప్పుడే పాల నాణ్యతపై పూర్తి స్పష్టత వస్తుందని అధికారులు వివరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా ఎవరైనా పాల కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు కార్యక్రమంలో

- ప్పం అర్బన్ సి ఐశంకరయ్య



కుప్పం ఫిబ్రవరి 27 మనం న్యూస్:కుప్పం మండలం సంబంధించి టి సదుమూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ హేమలత ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అభినందించడం ఆనందంగా అనిపించిందనిఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు మరియు నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారువిద్యార్థుల భవిష్యత్ కు ప్రాధాన్యతనిచ్చే పథకాలు గ్రామీణ స్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారువిద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలని సూచించారు.



## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయికే రంజాన్ మాసం : నిస్సార్ అహమ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 27,మనం న్యూస్.పవిత్ర శుక్రవారం మదనపల్లె టౌన్ అనపగుట్ట బిస్మిల్లా మసీదులో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్ధనలు....ముస్లింలు అత్యంత ప విత్రంగా భావించే రంజాన్ మాసంలో శుక్రవారం అత్యంత ప్రాముఖ్యత కలిగిన వుంటుందని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పవిత్ర శుక్రవారం మదనపల్లె టౌన్ అనపగుట్ట బిస్మిల్లా మసీదులో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. స్దానిక ముస్లింల ఆహ్వానం నిస్సార్ అహమ్మద్ ప్రార్ధనలకు హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లింలు, స్దానిక ప్రజలు నిస్సార్ అహమ్మద్ కు సాదర స్వాగతం పలికారు. ప్రార్దనల అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయికే రంజాన్ మాసం అన్నారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్య మున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా (ఉపవాస) దీక్షలు, దానధర్మాలతో సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ఇబ్రహీం, అలీబాషా, మహమ్మద్ గౌస్, హాషీం, ఇస్మాయిల్, యూనస్, షానవాజ్, అబిద్, ఫక్రుద్దీన్, జైనుద్దీన్, సత్తార్, నాసిర్, హబీబ్, ఖాదర్ బాషా, సోహైల్, జబివుల్లా, ఖిజార్ ఖాన్, అబ్దుల్లా, సమద్, ఫయాజ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయికే రంజాన్ మాసం :నిస్సార్ అహమ్మద్



దనపల్లె, ఫిబ్రవరి 27,మనం న్యూస్.: పవిత్ర శుక్రవారం మదనపల్లె టౌన్ అనపగుట్ట బిస్మిల్లా మసీదులో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్ధనలు....ముస్లింలు అత్యంత ప విత్రంగా భావించే రంజాన్ మాసంలో శుక్రవారం అత్యంత ప్రాముఖ్యత కలిగిన వుంటుందని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. పవిత్ర శుక్రవారం మదనపల్లె టౌన్ అనపగుట్ట బిస్మిల్లా మసీదులో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. స్దానిక ముస్లింల ఆహ్వానం నిస్సార్ అహమ్మద్ ప్రార్ధనలకు హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లింలు, స్దానిక ప్రజలు నిస్సార్ అహమ్మద్ కు సాదర స్వాగతం పలికారు. ప్రార్దనల అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయికే రంజాన్ మాసం అన్నారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్య మున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా (ఉపవాస) దీక్షలు, దానధర్మాలతో సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు ఇబ్రహీం, అలీబాషా, మహమ్మద్ గౌస్, హాషీం, ఇస్మాయిల్, యూనస్, షానవాజ్, అబిద్, ఫక్రుద్దీన్, జైనుద్దీన్, సత్తార్, నాసిర్, హబీబ్, ఖాదర్ బాషా, సోహైల్, జబివుల్లా, ఖిజార్ ఖాన్, అబ్దుల్లా, సమద్, ఫయాజ్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం




శాంతిపురం మండలం ఫిబ్రవరి 27 మనం న్యూస్: శాంతిపురం మండలం తులసి నాయన పల్లి వద్ద గల ఏపీ ఆదర్శ పాఠశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి.కె.వి లత తెలిపారు.ఈ సందర్భంగా ప్రవేశ అర్హతలు గురించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,వయస్సు ఓసి, బీసీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2014 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2012 నుండి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని ప్రభుత్వం లేదా ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 2024-2025 మరియు 2025-2026 విద్యా సంవత్సరంలో నిరవధి కంగా ఐదవ తరగతి వరకు చదివి ఉండాలని తెలియజేయడం జరిగింది. ఆసక్తి కలిగిన విద్యార్థులు 23-2-2026 నుండి 31-3-2026 వరకు ఇంటర్నెట్ కేంద్రాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఓసి, బీసీ విద్యార్థులు 200 రూపాయలు ఎస్సీ, వేస్టీ విద్యార్థులు 125 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని తెలిపారు.12-4-2026 ఏపీ ఆదర్శ పాఠశాల నందు పరీక్ష జరుగుతుందని,వచ్చిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పించడం జరుగుతుంది.మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ ను 8121848347 సంప్రదించాలని తెలియజేశారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపం.



కలికిరి పిబ్రవరి 27 మనం న్యూస్ :కలికిరి వయా సోమల రోడ్డు లో రోడ్డు పక్కన కాంట్రాక్టర్ విద్యుత్ స్థంబాలు నాటే కార్యక్రమం చేపడు తున్నారు. విద్యుత్ స్థంభాలను నాటడానికి రైతుల పొలాల్లో గుంతలు తీస్తున్నారు. పొలాల్లో జేసీబీ సహాయం తో గుంతలు తీసే క్రమంలో రైతులు నీటి సరఫరా కొరకు వేసుకున్న పైపులైనులు పగిలి పోయాయి. పైపులు పగిలి పంటలకు నీరందక ఎండిపోతు న్నాయి. రైతులు కాంట్రాక్టర్ ను పైపులైన్ బాగుచేయమని వేడుకున్నారు. మీరే పైప్ లైన్ మరమ్మతులు చేసుకోండి. తరువాత డబ్బులిస్తామని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం గా సమాధానం చెపుతున్నారని రైతులు వాపోతున్నారు. నెల రోజుల వుతున్నా కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం తో రైతులు ఆందోళన కు గురౌతున్నారు. అదే విధంగా రోడ్ సైడ్ ఉన్న చెట్లకొమ్మలు నరికి పొలాల్లో కొమ్మలు లాక్కొని వెళ్లడంతో పంట దెబ్బ తిందని ఆంధోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నాను.




## నిరసన తెలియజేసే హక్కును కాలరాస్తున్న పోలీసులు

▪ ప్రజలపై పోలీసుల నిర్బంధాన్ని ప్రతిఘటిస్తాం: సిపిఎం హెచ్చరిక

మదనపల్లె, ఫిబ్రవరి 27,మనం న్యూస్.: ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించు కునేందుకు కలెక్టరేట్ కు వస్తే పోలీసులు ప్రజలను నిర్బంధిస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు కలెక్టరేట్ వద్దకు వచ్చిన కార్మికులను పోలీసులు అడ్డుకొని ఇక్కడ ధర్నాలకు, నిరసనలకు అనుమతి లేదని, వెళ్ళిపోవాంటూ హుకుం జారీ చేయడంతో సిపిఎం తీవ్రంగా పరిగణించింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రం అయిన తరువాత పోలీసులు తీరు చాలా దారుణంగా ఉందని దుయ్యబట్టారు. భావ ప్రకటన స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ హక్కుల్ని ప్రజలు వినియోగించే విధంగా, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. మదనపల్లి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ప్రజల గొంతును నొక్కుతున్నారన్నారని దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంటే, కార్మికులు, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసనలు తెలియజేసేందుకు కలెక్టరేట్ కు వస్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వకుండా నిర్బంధాలకు గురి చేయడం, కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతుల కు గురిచేస్తూ ప్రజల గొంతును నొక్కేయడం దుర్మార్గమన్నారు. ఇటీవల జిల్లాలో డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతూ, మద్యం సేవిస్తూ రోడ్లపై దారుణంగా కొట్టు కుంటున్నారన్నారు. గంజాయి అమ్మకాలు విపరీతంగా పెరిగిపోవడంతో యువత చెడువ్యసనాలకు బానిసై దారుణాలకు ఒడిగడుతున్నారన్నారు. పోలీసులు వాటిపై దృష్టి సారించి, గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్ అరికట్టాలని హితువు పలికారు. అంతేకాని ప్రజల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే మానవ హక్కుల కమిషన్ కు వెళ్తామన్నారు. అన్ని ప్రజా సంఘాలను కూడగట్టి ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రక్షక భటులు ప్రజలకు రక్షణ కల్పించాలి కానీ అధికారులకు, నాయకులకు తొత్తులుగా వ్యవహరించకూడదని హితువు పలికారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రామాంజులు, హరిశర్మ, లోకేష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహనాలు తీవ్ర గాయాలు



శాంతిపురం మండలం ఫిబ్రవరి 27 మనం న్యూస్"గురువారం రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో శాంతిపురం పట్టణం మరియు మండలం, జాతీయ రహదారి 42 కుప్పం-పలమనేరు ప్రధాన రహదారి లోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద లారీ ఢీకొని ద్విచక్ర వాహనానికి తీవ్ర గాయాలు అయినది. స్థానిక సమాచారం మేరకు వాహనాన్ని వేగంగా మరియు నిర్లక్ష్యంగా నడిపి, ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు, కుప్పం నుండి పలమనేర్ వైపు వెళ్తున్న రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ వెహికల్ వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో, మోటార్ సైకిల్ నడుపుతున్న లోకేష్ రెడ్డి రోడ్డుపై పడి, అతని శరీరంపై రక్తస్రావం జరిగింది. అతన్ని వెంటనే కుప్పం లోని పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు మరియు మెరుగైన చికిత్స కోసం బెంగళూరులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాళ్ళబూదుగురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్తున్నట్టు తెలిపారు

## జోగి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన నందమూరి లక్ష్మీపార్వతి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27:మాజీ మంత్రి జోగి రమేష్ నివాసాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ మాజీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనల వివరాలను జోగి రమేష్ ఆమెకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నందమూరి లక్ష్మీపార్వతి, జోగి రమేష్ ఇంటి పరిస్థితి చూస్తుంటే తీవ్రంగా బాధ కలుగుతోంద న్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ఇది ప్రజాస్వామ్యమా లేక రాక్షస రాజ్యమా అనే సందేహం కలుగు తోందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుతో వ్యవహరిస్తోందని ఆరోపించారు. మాస్ లీడర్లుగా పేరొందిన జోగి రమేష్, అంబటి రాంబాబు ఇళ్లపై దాడులు జరగడం వెనుక రాజకీయ కక్ష ఉందన్నారు. నాయకులను భయపెట్టి ప్రజల మధ్యకు రానీయకుండా చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. 'రెడ్ బుక్ రాజ్యాంగం' పేరిట ప్రత్యేక విధానంతో పాలన సాగుతోందని విమర్శించారు. లోకేష్ విద్య, పరిపాలనా సామర్థ్యాలపై కూడా ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో రౌడీయిజం, గృహ దహనాలు వంటి అంశాలే ప్రధాన ఎజెండాగా ఉన్నాయని ఆరోపించారు. కుల, మత భేదాలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.

జోగి రమేష్‌పై నమోదైన కేసులు అక్రమమని, చంద్రబాబు నాయుడు పాలనలో అక్రమాలకు కొదవలేదని విమర్శించారు. నాయకుల ఇళ్లపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ దాడులు జరగడం గతంలో చూడలేదని, ఇవన్నీ ప్రస్తుత పాలనలోనే జరుగుతున్నాయని అన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

2029 ఎన్నికల తర్వాత పరిస్థితులు మారతాయని, అప్పటివరకు ప్రజలు సహనంతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య...

▪ కుళ్ళిన స్థితిలో లభ్యమైన మృతదేహం...



రేణిగుంట మనం ఫిబ్రవరి 27:అడుసుపాలెం గ్రామం సమీపంలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఒక ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. కాలనీలోని ప్లాట్ నెంబర్ 2423లో సగం వరకు కట్టిన ఇంటి బెడ్ రూమ్ బీముకు చీరతో ఉరి వేసుకుని ఉన్న స్థితిలో ఓ పురుషుడి మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండటంతో, ఈ ఘటన జరిగి చాలా రోజులు కావచ్చని భావిస్తున్నారు. మృతుడి వయస్సు సుమారు 30 నుండి 35 ఏళ్ల మధ్య ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై వీఆర్వో రామ్మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజులమండ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మృతుడు ఎవరనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉండగా, పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తును ప్రారంభించారు.

## వన్నియకుల క్షత్రియ 'ఆత్మీయ సమ్మేళనం'...

▪ ఐక్యతే లక్ష్యంగా భారీ సన్నద్ధత.....



రేణిగుంట మనం ఫిబ్రవరి 27.వన్నియకుల క్షత్రియ సామాజిక వర్గ అభివృద్ధి మరియు ఐక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో ఈ నెల మార్చి 8, 2026 (ఆదివారం) న తిరుపతిలోని తన్నపల్లి క్రాస్ వద్ద 'ఆత్మీయ సమ్మేళనం' నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం గురించి వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు తేజోవతి, చిన్నారెడ్డి, బాలసుబ్రమణ్యం అయ్యంగారు, మునిరత్నం రెడ్డి మరియు సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. వన్నె రెడ్డి, వన్నె కాపు, పల్లి రెడ్డి, పల్లి కాపు, పల్లి, నాయకర్, గౌండర్, పడయాచి వంటి అన్ని ఉప కులాలను ఒకే తాటిపైకి తీసుకురావడమే ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యమని తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణంగా మన కులం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే ఐక్యత ఎంతో అవసరమని వారు స్పష్టం చేశారు. ఈ సమ్మేళనం ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, యువతకు స్వయం ఉపాధి శిక్షణ, గృహనిర్మాణం మరియు వ్యాపారాలకు ఆర్థిక సహాయం అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా, సామాజిక వర్గంలోని కుటుంబాల మధ్య బంధాలను పటిష్టం చేసేందుకు అదే రోజున ప్రత్యేకంగా వధూవరుల పరిచయ వేదికను కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఢిల్లీరెడ్డి, రావణన్, రామయ్య, మల్లికార్జున్ రెడ్డి, యమ్ జి రెడ్డి, ప్రేమ్ రెడ్డి, పుష్పనాదం, సదాశివ, కృష్ణారెడ్డి, కన్నరెడ్డి, కోథండం, దినేష్, ముని, పవన్, వెంకటేష్, మధాసూదనరెడ్డి, సూరి, రామారావు, జయ వేలు, సుధాముని, పద్మనాభ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు

## మామండూరు జలపాతంలో బీటెక్ విద్యార్థి మృతి...



రేణిగుంట, మనం ఫిబ్రవరి 27.:పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి వెళ్లిన విద్యార్థుల బృందంలో ఒకరు జలసమాధి అయిన ఘటన రేణిగుంట సమీపంలోని మామండూరు జలపాతంలో చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఈతకు దిగడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.తిరుపతి మంగళం ప్రాంతానికి చెందిన దిలీప్ (19), వినయ్, వేణు, ఆకాశ్, హరి అనే ఐదుగురు స్నేహితులు శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. శుక్రవారం హరి పుట్టినరోజు సందర్భంగా వీరంతా కలిసి మామండూరు జలపాతానికి పిక్నిక్ కు వెళ్లారు. అక్కడ మద్యం సేవించిన అనంతరం, మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో ఈత కొట్టడానికి నీటిలోకి దిగారు. ఈ క్రమంలో దిలీప్ అనే విద్యార్థికి ఈత రాకపోవడంతో, నీటి లోతును గమనించకుండా లోపలికి వెళ్లి మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు మరియు స్థానికులు వెంటనే స్పందించి అతడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు దిలీప్ మృతదేహాన్ని నీటి నుండి వెలికితీశారు.సమాచారం అందుకున్న రేణిగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల హెచ్చరిక:యువత మద్యం సేవించి జలపాతాలు, చెరువులు వంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం ప్రాణాల మీదకు తెస్తుందని రేణిగుంట పోలీసులు హెచ్చరించారు. ముఖ్యంగా ఈత రాని వారు అజాగ్రత్తగా నీటిలోకి దిగవద్దని సూచించారు

## రేణిగుంట పంచాయతీలో
# పారిశుద్ధ్య కార్మికుల పస్తులు...

▪ ఇన్ఛార్జ్ పాలనలో కుంటుపడ్డ అభివృద్ధి...

▪ రేణిగుంటకు రెగ్యులర్ సెక్రటరీ ఎప్పుడు....



రేణిగుంట మనం ఫిబ్రవరి 27.:రేణిగుంట మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్న ఈ కార్మికులు, నెలవారీ జీతాలు సక్రమంగా అందకపోవడంతో కుటుంబ పోషణ భారమై విలవిలలాడుతున్నారు. ఆకలి బాధ తాళలేక ఎక్కడైనా శుభకార్యాలు లేదా ఫంక్షన్లు జరిగితే అక్కడికి వెళ్లి, ఎవరైనా పెట్టిన అన్నం తిని పొట్ట నింపుకోవాల్సిన దుస్థితి వీరికి దాపురించింది. పారిశుద్ధ్య కార్మికుల కష్టాలను చూసి స్థానికులు కరిగిపోతున్నారే తప్ప, సంబంధిత అధికారులు మాత్రం కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.మండలంలోనే అత్యధిక ఆదాయం కలిగిన ఈ మేజర్ పంచాయతీలో రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీ లేకపోవడం వల్లే ఈ సమస్యలన్నీ ఉత్పన్నమవుతున్నాయి. ప్రస్తుతం కరకంబాడి పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న వారే రేణిగుంట మేజర్ పంచాయతీకి ఇన్ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. దీనివల్ల రెండు కీలకమైన పంచాయతీల పని భారం ఒక్కరిపైనే పడటంతో అటు కరకంబాడిలోనూ, ఇటు రేణిగుంటలోనూ పాలన కుంటుపడుతోంది. సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు సెక్రటరీ కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీ అధికారి లేని కారణంగా రేణిగుంట పట్టణ అభివృద్ధి పనులు నిలిచిపోవడమే కాకుండా, పారిశుద్ధ్య కార్మికుల జీతాల చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి రేణిగుంట పట్టణానికి వెంటనే రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీని నియమించాలని, తద్వారా కార్మికుల సమస్యలను తీర్చి పట్టణాభివృద్ధిని మెరుగుపరచాలని స్థానికులు విన్నవించుకుంటున్నారు.